

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.32 (బుధవారం సాయంత్రం)

సహర్ : 4.59 (గురువారం ఉదయం)

ఆత్మీయుడైన సృష్టికర్తను మనిషి తనకు మరియు యావత్తు విశ్వానికి యజమాని ఆరాధ్యుడని అంగీకరించాలి. దైవత్వానికి సంబంధించిన సకల గుణ గణాలు అధికారాలు సృష్టికర్తకే పరిమితమని విశ్వసించాలి.

రాష్ట్ర బడ్జెట్‌పై..
ఆశలు!



యాచారంలో నిలిచిపోయిన 22వ ప్యాకేజీ సొరంగమార్గం పనులు



భూంపల్లి రిజర్వాయర్ నుంచి తవ్వకాలు జరిపిన ప్రధాన కాలువ

- జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించేనా?
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా బడ్జెట్‌లో జిల్లాకు అరకొరగానే కేటాయింపు
- సాగునీటి ప్రాజెక్టులతో పాటు విద్య, వైద్య సదుపాయాలు కల్పించాలి
- కాళేశ్వరం 22వ ప్యాకేజీ పనులకు నిధులు కేటాయించేనా?
- నిజాంసాగర్ ప్రాజెక్టులో పూడికతీత జరగక తగ్గుతున్న సామర్థ్యం
- అటకెక్కిన పోచారం ప్రాజెక్ట్ ఎత్తుపెంపు
- నత్తనడకన నాగమడుగు ఎత్తిపోతల పథకం
- నేడు అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క

కామారెడ్డి, మార్చి 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నేడు అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌పై జిల్లా రైతన్నలు, ప్రజలు ఆశలు పెట్టుకుంటున్నారు. ఇప్పటికే శాసనసభ సమావేశాలు వాడివేడిగా కొనసాగుతున్నాయి. బీసీ, ఎస్సీ బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టగా అన్ని పక్షాలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. ఇక బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క నేడు ప్రవేశపెట్టనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్నా నిధుల లేమీతో సంవత్సరాల తరబడి ప్రాజెక్టుల పనులు పూర్తికావడం లేదు. కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని బీడు భూములకు సాగు నీటిని అందించేందుకు గత 17ఏళ్ల నుంచి చేపడుతున్న కాళేశ్వరం 22వ ప్యాకేజీ పనులకు నిధుల గండం పడుతోంది. నిధులు లేక ఈ కాళేశ్వరం పనులు ముందుకు కదలడం లేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం ప్రభుత్వం నిధులు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు. పలు మండలాల్లో, గ్రామాల్లో వైద్య, విద్య వసతులు కల్పించాల్సి ఉంది.

నిధుల కోసం పట్టు పట్టాలి

రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతున్నారు. ఇప్పటికే జిల్లాలోని ఆయా నియోజక వర్గాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేలు సమస్యలను లేవనెత్తుతున్నారు. జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాల పరిధిలోని ఆయా ఎమ్మెల్యేలైన వెంకట రమణారెడ్డి, మదన్‌మోహన్‌రావు, లక్ష్మీకాంతారావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డిలు నిధుల కేటాయింపుపై పట్టుపట్టాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లాలో దశాబ్దకాలంగా సాగునీరు ప్రాజెక్టులకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించక పనులు ముందుకు సాగడం లేదు. దీంతో పాటు వైద్య, విద్యాపరంగా జిల్లాకు మరిన్ని సదుపాయాలు కల్పించాలని ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులకు మరిన్ని నిధులు కేటాయించాలని జిల్లా ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రస్తావించేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు.



నిజాంసాగర్ ప్రాజెక్టు



పోచారం ప్రాజెక్టు



అసంపూర్తిగా నిలిచిపోయిన నాగమడుగు ఎత్తిపోతల పథకం పనులు

జలాశయాలకు నిధుల వరద పారేనా?

జిల్లాలో నిజాంసాగర్, పోచారం, కౌలాస్‌నాల లాంటి సాగునీటి ప్రాజెక్టులు ఉన్నప్పటికీ చాలా ప్రాంతాలకు సాగు, తాగునీరు అందడం లేదు. ప్రధానంగా కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాల్లో సగానికి పైగా మండలాల్లో సాగునీరు అందలేక ఆయా ప్రాంతాల రైతులు సంవత్సరంలో ఒకే పంటను సాగు చేయాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ప్రధానంగా కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లోని బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు క్రింద 22వ ప్యాకేజీ పనులను రీడిజైన్ చేసి గత ప్రభుత్వం చేపట్టింది. కానీ ఈ ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు రాకపోవడం జరిగిన పనులకు బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో నత్తనడకన పనులు సాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పనులను పూర్తి చేస్తే రైతులకు ఉపయోగపడనుంది. పనులను త్వరితగతిన పూర్తి చేసి కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాల రైతులను ఆదుకోవాలని స్థానిక ఎమ్మెల్యేలు అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం దృష్టికి తీసుకురానున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు వర ప్రధాయినిగా ఉన్న నిజాంసాగర్ ప్రాజెక్టులో పూడికతీతకు నిధులు కేటాయించకపోవడంతో ప్రాజెక్టులో పూడిక పెరుకపోయి సామర్థ్యం తగ్గుతూ వస్తోంది. వంద సంవత్సరాల చరిత్ర ఉన్న పోచారం ప్రాజెక్ట్ ఎత్తు పెంచాలని ఆయకట్టు రైతుల నుంచి డిమాండ్ వస్తోంది. ఈ రెండు ప్రాజెక్టుల ఆధునీకీకరణకు సరైన నిధులు కేటాయించకపోవడంతో మరమ్మతులకు నోచుకోవడం లేదు. జుక్కల్ నియోజకవర్గంలోని పలు మండలాలకు సాగునీరు అందించేందుకు మంజీరా నదిపై నాగమడుగు ఎత్తిపోతల పథకాన్ని గత ప్రభుత్వంలో ప్రారంభించారు. ఈ పనులు పునాదులకే పరిమితం అయ్యాయి. ఈ బడ్జెట్‌లోనైన జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేసి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు.

అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయించాలి

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాల్లో గత కొన్ని సంవత్సరాల నుంచి అభివృద్ధి పనులకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించకపోవడంతో పనులు అసంపూర్తిగా కొనసాగుతున్నాయి. ఆయా నియోజకవర్గాల పరిధిలోని పెండింగ్‌లో ఉన్న ప్రధాన రహదారుల విస్తీర్ణంకు, ఆయా మండలాల్లోని, గ్రామాల్లో, తండాల్లో రోడ్ల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేయనున్నారు. అదే విధంగా జిల్లాలో వైద్య, విద్యపరంగా మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకురానున్నారు. కామారెడ్డి జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది.

జమిలి ఎన్నికలపై
కుట్రలను భగ్నం చేయాలి

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ



మాట్లాడుతున్న యెండల లక్ష్మీనారాయణ

కామారెడ్డి టౌన్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): జమిలి ఎన్నికలపై ప్రతిపక్షాల కుట్రలను భగ్నం చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ అన్నారు. ఒకే దేశం - ఒకే ఎన్నిక బీజేపీ దృక్కోణంపై మంగళవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడారు. దేశంలో ప్రతీ సంవత్సరం ఏదో ఒక రాష్ట్రంలో ఏదో ఒక ఎన్నిక జరుగుతునే ఉండటం వల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని తెలిపారు. ఆర్థికంగా కూడా చాలా భారం కలుగుతుందని, రాజకీయంగా కూడా అనిశ్చితి ఏర్పడుతుందని అందుకే ప్రధాని నరేంద్రమోదీ దూర దృష్టితో జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రాంనాథ్‌కోవిద్ చైర్మన్‌గా, హోంమంత్రి అమిత్‌షా, గులాంనబీ ఆజాద్, కశ్యప్ లాంటి అన్ని వర్గాల వ్యక్తులతో కమిటీ వేశారని తెలిపారు. ఈ కమిటీ నివేదిక ప్రకారం దేశంలో ఒకే సారి రాష్ట్ర, కేంద్ర ఎన్నికలు నిర్వహించి మూడు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నాలుగున్నర ఏళ్ల పాటు ఎన్నికలు లేకుండా కేవలం పాలనపై దృష్టి కేంద్రీకరించవచ్చనే ఆలోచన చేసినట్లు తెలిపారు. ఏ రాష్ట్రంలోనైన రాజకీయ అనిశ్చితి వచ్చి ప్రభుత్వం కూలిపోయిన, కేంద్ర ప్రభుత్వం సరైన బలం లేక కూలిపోయిన మిగిలిన కాలానికి మాత్రమే ఎన్నికలు నిర్వహించి తర్వాత యదావిధిగా అన్ని రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహించవచ్చని తెలిపారు. జమిలి ఎన్నికల నిర్వహణ కోసం ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కాలపరిమితి పెంచడమో తగ్గించడమో చేసి జమిలి ఎన్నికలు నిర్వహణ చేపట్టాలని కమిటీ సూచించిందని అన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక విషయంలో కాంగ్రెస్ పార్టీతో పాటు వామపక్ష పార్టీలు కొన్ని ప్రాంతీయ పార్టీలు కావాలనే రాద్ధాంతం చేసి ప్రజల్లో అభద్రత భావాన్ని పెంపొందించాలని చూస్తున్నాయన్నారు. ఈ అంశంపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు జిల్లా, మండల అవగాహన సదస్సులు నిర్వహించి ప్రతిపక్షాల కుట్రలను భగ్నం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, నాయకులు మురళీధర్‌గౌడ్, రంజిత్ మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్‌రెడ్డి, రవీందర్‌రావు, కార్యక్రమ కన్వీనర్ లింగారావు, నాయకులు వేణు, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, భరత్, నరేందర్, రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

7

‘రాజీవ్ యువ వికాసం’ను యువత ఉపయోగించుకోవాలి

- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి



సమావేశంలో మాట్లాడుతున్న మహిళా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు

కామారెడ్డి టౌన్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): రాజీవ్ యువ వికాసంను యువత ఉపయోగించుకోవాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ శాసనసభలో బీసీ రిజర్వేషన్ ఆమోదించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా రూ.6 వేల కోట్లు మంజూరు చేయడంతో స్వయం ఉపాధి చేసుకోవాలనుకునే వారికి ఆర్థిక తోడ్పాటు దొరకుతుందని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకునేందుకు మహిళలు ముందుకు రావాలని తెలిపారు. ప్రతీ మహిళా కార్యకర్త ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీఎంసీ ఉపాధ్యాక్షురాలు లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి రేష్మ, కార్యదర్శిజాను, ఏఎంసీ చైర్‌పర్సన్ లక్ష్మీ, సుమ, స్వప్న, నస్రత్, నాగరాణి, రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

మారనున్న.. పోచారం దశ

- ప్రభుత్వ పరిశీలనలో పోచారం ప్రాజెక్టు పర్యాటక అంశం
- పోచారంను పర్యాటకంగా అభివృద్ధి పరుస్తామన్న పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- హర్షం వ్యక్తం చేస్తున్న కామారెడ్డి - మెదక్ జిల్లాల ప్రజలు



పోచారం ప్రాజెక్టులో బోటు షికారు చేస్తున్న రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు (ఫైల్)

జిల్లాలో తహసీల్దార్ల బదిలీలు

కామారెడ్డి టౌన్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): జిల్లాలో తహసీల్దార్‌లను బదిలీలు చేస్తు కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. బిచ్కుంద తహసీల్దార్ సురేష్ లింగంపేటకు, డోంగ్లి తహసీల్దార్ రేణుకాచావన్ గాంధారికి, జుక్కల్ తహసీల్దార్ హిమబిందు పల్వంచకు, పిట్లం తహసీల్దార్ వేణుగోపాల్ బిచ్కుందకు, ఎల్లారెడ్డి తహసీల్దార్ మహేందర్‌కుమార్ జుక్కల్‌కు, లింగంపేట తహసీల్దార్ రాజనరేందర్‌గౌడ్ పిట్లంకు, గాంధారి తహసీల్దార్ సతీష్‌రెడ్డి రాజంపేటకు, రాజంపేట తహసీల్దార్ అనిల్‌కుమార్ డోంగ్లికి, రామారెడ్డి తహసీల్దార్ సువర్ణ సబ్ కలెక్టర్ బాన్సువాడ డీఏవోగా, పల్వంచ తహసీల్దార్ జయంత్‌రెడ్డి కామారెడ్డి కలెక్టరేట్‌కు, విజయ్‌కుమార్ సబ్ కలెక్టర్ బాన్సువాడ డీఏవో కలెక్టరేట్ కామారెడ్డితో పాటు డిప్యూటేషన్‌లో ఎల్లారెడ్డి ఆర్‌డీవో కార్యాలయంలో డీఏవోగా, డీఏవో కలెక్టరేట్ కామారెడ్డితో పాటు డిప్యూటేషన్‌లో ఎల్లారెడ్డి ఆర్‌డీవో కార్యాలయంలో డీఏవోగా పని చేస్తున్న ప్రేమ్‌కుమార్ ఎల్లారెడ్డి తహసీల్దార్‌గా, కలెక్టరేట్ సూపరింటెండెంట్ ఉమాలత రామారెడ్డి తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు.

లేఅవుట్, ప్లాట్ల నివేదికలను సమర్పించాలి

కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

కామారెడ్డి టౌన్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): లేఅవుట్‌లు, ప్లాట్ల అనుమతులకు సంబంధించి నివేదికలు స్పష్టంగా సమర్పించాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో తెలంగాణ బీ- పాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో లేఅవుట్‌లు, ప్లాట్ల అనుమతులకు ఆయా శాఖల అధికారులు నివేదికలను సమర్పించాలని తెలిపారు. ఆయా లేఅవుట్లు సంబంధిత అధికారులు పరిశీలించి పూర్తి నివేదికలు అందజేయాలని తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, నీటి పారుదల, మున్సిపల్, టౌన్ ప్లానింగ్ తదితర శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్‌కుమార్, పంచాయతీరాజ్ ఈఈ దుర్గాప్రసాద్, ఆర్ అండ్‌బీ ఈఈ శంకర్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌రెడ్డి, డీటీసీపీవో సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటి సరఫరాకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

ప్రభుత్వ మెడికల్ కళాశాలకు మిషన్ భగీరథ నీటి సరఫరాకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో మిషన్ భగీరథ, మెడికల్ కళాశాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని మెడికల్ కళాశాలకు శాశ్వత ప్రాతిపదికన మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ వేసవికాలంలో ప్రసుత్తం అద్దెలో నడుస్తున్న హాస్టళ్లకు నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని కమిషనర్‌కు సూచించారు. ఈ సమావేశంలో మిషన్‌భగీరథ ఎస్ఈ రాజేందర్‌కుమార్, డిప్యూటీ ఈఈ నవీన్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శివప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ జయప్రకాష్ పాల్గొన్నారు.

అంకితభావంతో పనులు నిర్వహించాలి

అంకిత భావంతో పనిచేసి ఉన్నతాధికారుల మన్ననలు పొందాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం స్టాఫ్ నర్సులు, వాక్సిన్ కోల్డ్‌చైన్ మేనేజర్‌లుగా కాంట్రాక్ట్ పద్ధతిన నియామకపు ఉత్తర్వులను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడంతో పాటు అంకిత భావంతో పనిచేసి అధికారుల మన్ననలు పొందాలని తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద కాంట్రాక్ట్ పద్ధతిన 26 మందికి, వ్యాక్సిన్ కోల్డ్‌చైన్ మేనేజర్‌గా ఒకరికి నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో చంద్రశేఖర్, సబ్ యూనిట్ ఆఫీసర్ చలపతిలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలి

ఎస్పీ రాజేష్‌చంద్ర



కమాండ్ కంట్రోల్ రూంను పరిశీలిస్తున్న ఎస్పీ

కామారెడ్డి టౌన్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలని ఎస్పీ రాజేష్‌చంద్ర అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను అతిక్రమించిన వారిని గుర్తించి జరిమానాలు విధిస్తామన్నారు. వాహనాదారులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను, ట్రాఫిక్ నిబంధనలను పాటించి పోలీసుశాఖ వారికి సహకరించాలని తెలిపారు. వాహనాలపై ఉన్న ట్రాఫిక్ ఈ చలాన్స్ వెంటనే చెల్లించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలను, మరణాలు, క్షతగాత్రుల సంఖ్యను తగ్గించే చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎన్‌హెచ్-44 భిక్కనూరు నుంచి దగ్గి అటవీ ప్రాంతం వరకు స్పీడ్ లిమిట్ 80 చేయడం జరిగిందని తెలిపారు. వాహనదారులు ఎవరైన తమ వాహనాలను పరిమితికి మించి వేగంగా నడిపితే జరిమానాలు విధిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ముందుర ఉన్న ధర్నాచౌక్‌ను, కలెక్టర్ కార్యాలయ మేయిన్ గేట్‌ను పరిశీలించారు. అక్కడ ఉన్న అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు నరసింహారెడ్డి, చైతన్యారెడ్డి, సీఐ రామన్, ఎస్ఐ రాజు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళన



కోటగిరిలో వినతిపత్రం సమర్పిస్తున్న మైనారిటీ నాయకులు

కోటగిరి,మార్చి18(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల కేంద్రంలో మైనారిటీ నాయకులు వక్ఫ్‌బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. కోటగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో మంగళవారం నిరసన తెలిపారు. వక్ఫ్‌బోర్డును యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్‌బోర్డుకు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉప తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఖలీల్, వహీద్, అయుబ్,జుబేర్‌ఖాన్,ఫెరోజ్, హజర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంచడం చారిత్రాత్మకం



కోటగిరిలో స్వీట్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోటగిరి,మార్చి18(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ 42శాతం పెంచడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడంతో కాంగ్రెస్ నాయకులు కోటగిరి మండల కేంద్రంలో మంగళవారం సంబరాలు నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద బాణాసంచాలు కాలుస్తూ స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బీసీలకు కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి మద్దతు ఇస్తుందన్నారు. కుల గణన సర్వే చేయడంతో పాటు బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ తీసుకొచ్చిన బిల్లు శాసన సభలో ఏకగ్రీవంగా ఆమోదించడం హర్షనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుకొట్టం మనోహర్, బర్ల మధు, తయ్యబ్, శంకర్, రాజయ్య, సుదర్శన్, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

9వ రోజు ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు

ఆర్మూర్‌టౌన్, మార్చి18(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తొమ్మిదవ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జీ మైలారం బాలు మాట్లాడుతూ 75ఏళ్లుగా మాదిగ, మాదిగ ఉపకులాల తీవ్రం గా నష్టపోయామని, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఏలాంటి లోపా లు లేకుండా వర్గీకరణ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చేపురి శ్యామ్, నూత్‌పల్లి సంతోష్, మైలారం రాము, మార్క్, తదితరులు పాల్గొన్నారు.

మోస్రా: చందూర్ మండల కేంద్రంలో మంగళవారం 8వ రోజు ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన దీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందూర్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులుపాల్గొన్నారు.

సిరికొండ: మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ల కల్పించాలనే డిమాండ్‌తోరిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులకు సిరికొండలో బీజేపీ నాయకులు మద్దతు ప్రకటించారు.ఈకార్యక్రమంలో బీజేపీ మండల , జిల్లా నాయకులు రాజేశ్వర్,రామస్వామి రాజేశ్వర్‌రెడ్డి, గంగారెడ్డి, ప్రభాకర్,రంజిత్‌రెడ్డి, బాబురావు, అజయ్ తదితరులు పాల్గోనగా ఎంఆర్‌పీఎస్ మండల దీపక్ దీక్షలు చేశారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

రెంజల్,మార్చి18(ఆంధ్రజ్యోతి): మండలంలోని బోర్గాం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొబిన్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగభూషణం రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు కార్తీక్, మాజీ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షుడు నితిన్, ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ మొయినోద్దీన్, సాయిబాబా గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గైని కిరణ్, సోషల్ మీడియా జిల్లా మాజీ కన్వీనర్ అబ్బోళ్ల శ్రీకాంత్, సిద్ద సాయిలు, మేక సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

ఔషదాల ఆవిష్కరణ ఆవశక్యతపై అవగాహన

ఆర్మూర్‌టౌన్, మార్చి18(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఔషదాల ఆవిష్కరణ ఆవశ్యకతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ కెమిస్ట్రి డిపార్ట్‌మెంట్ డాక్టర్ జి.బాలకిషన్, కళాశాల ప్రిన్సిపాల్ వై.వేణుప్రసాద్, డాక్టర్ ఎం.సునీత,డాక్టర్‌జాన్‌సుకుమార్, అధ్యాపకులు, పాల్గొన్నారు.

కందకుర్తి స్మృతి మందిరం సందర్శన

రెంజల్,మార్చి18(ఆంధ్రజ్యోతి): మండలంలోని కందకుర్తి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కేశవ స్మృతి మందిరాన్ని మంగళవారం ఆర్ఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్‌జీ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారితో కలిసి సందర్శించారు. ఆయన వెంట బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీ నర్సయ్య, మండల అధ్యక్షుడు గోపికృష్ణ, మేక సంతోష్, ఈర్ల రాజు, పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందు

జక్రాన్‌పల్లి, మార్చి18(ఆంధ్రజ్యోతి): రంజాన్ పండగ సందర్భంగా జక్రాన్‌పల్లిలో మైనారిటీ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఇఫ్తార్‌విందును ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్‌విందులో మైనారిటీ సోదరులు పాల్గొని ఇఫ్తార్ విందులో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్‌సభ్యుడు అక్బర్‌ఖాన్, మైనారిటీ సదర్ నియమత్‌అలీ, హీమం,ముస్లీంలు పాల్గొన్నారు.

యువమోర్చా అధ్యక్షుడిగా నవీన్

నందిపేట, మార్చి18(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ నందిపేట మండల యువమోర్చ అధ్యక్షుడిగా మంగ్లారపు నవీన్ ఎన్నికయ్యారు. మండలంలోని కుద్వాన్‌పూర్ గ్రామానికి చెందిన మంగ్లారం నవీన్ సోషల్ మీడియా కార్యదర్శిగా చురుకుగా పని చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చ అధ్యక్షుడు గడ్డం చిన్నారెడ్డి, దమ్మయి సుదాకర్, గంగాధర్‌గౌడ్, నరేందర్, నవీన్, శ్రీనివాస్‌గౌడ్,ఉన్నారు.

ఆస్తి తగాదా కేసులో ఇద్దరికి రూ.10వేల జరిమానా

నందిపేట, మార్చి18(ఆంధ్రజ్యోతి): నందిపేట మండలంలోని కుద్వాన్‌పూర్ గ్రామానికి చెందిన గోజూరు పోశెట్టి, గోజూరు గంగాదర్‌లకు ఆస్తి తగద కేసులో మంగళవారం ఆర్మూర్ ప్రధానశ్రేణి న్యాయమూర్తి వేముల దీప్తి ఇద్దరు నేరస్థులకు రూ10వేల చొప్పున జరిమానా విధించినట్టు ఎస్సై ఎస్.చిరంజీవి తెలిపారు. ఆస్తి తగద కేసులో చాకచక్యంగా వ్యవహారించిన కానిస్టేబుల్ దేవలింగంను, ఏపీపీ రామకృష్ణలను అభినందించినట్టు ఎస్సై ఎస్.చిరంజీవి తెలిపారు.

గ్రామస్థుల అనుమతి లేకుండా పనులను ఎలా చేస్తారు

మోస్రా,మార్చి18(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రానికి ఎంజీఆర్‌ఈఎస్ ద్వారా కేంద్ర నిధులు మంజూరైన నిధులు గ్రామంలో ఎక్కడెక్కడ అవసరమున్న చోట సీసీ రోడ్డు వేయడానికి నాణ్యతతో వేయటానికి గ్రామస్థుల సహకారంతో తీర్మానించి పనులు చేయటానికి గ్రామస్థులు సిద్ధంగా ఉండగా గ్రామస్థులు. చేసిన తీర్మానాన్ని ఉల్లంఘించి పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్గానికి చెందిన కొందరు కావాలని వేరే మండలానికి చెందిన వ్యక్తికి పనులు అప్పగించడం హాస్యాస్పదంగా ఉందని గ్రామస్థులు పేర్కొన్నారు.

అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలి

● డీఎం అండ్ హెచ్‌వో రాజశ్రీ



మామిడిపల్లిలోని బస్తీ దావాఖానల్లో రిజిస్టర్‌లను పరిశీలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో



బినోల పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రాజశ్రీ

ఆర్మూర్‌టౌన్,మార్చి18(ఆంధ్రజ్యోతి):వైద్యశాఖ అధికారులు, సిబ్బం ది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని డీఎంఅండ్ హెచ్‌వో రాజశ్రీ అన్నా రు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని మా మిడిపల్లి బస్తీ దావాఖానను డీఎం అండ్‌హెచ్‌వో రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.వైద్యాధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఏమైన ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అని సూచించారు. అనంతరం బస్తీ దావాఖానాలోని రిజిష్టర్, రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని బినోల పీహెచ్‌సీని మంగళవారం డీఎంహెచ్‌వో రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో కేవలం ఇద్దరు స్టాఫ్ నర్సు, సిబ్బంది ఉండడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ఓపీ కేసుల సంఖ్యను పెంచాలని, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రిలో అన్నిరకాలమందులను అందుబాటులో ఉంచాలని సిబ్బందినిఆదేశించారు. ఆసుపత్రిలో అమ్మఒడి కార్యక్రమం నిర్వహించకపోవడం పట్లఅసంతృప్తి వ్యక్తం చేశారు.ఎంఎల్‌హెచ్‌పీ సిబ్బందితో పాటు వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు.ఆసుపత్రిలో పలు రికార్డులను పరిశీలించారు.

● వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన: సులోచన

ఆర్మూర్‌టౌన్: ఎండకాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యశాఖ జిల్లా హెల్త్ ఎడ్యూకేటర్ స్వామి సులోచన విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. మంగళవారం పట్టణంలోని జిల్లా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో యుపీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె హాజరై మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో ఒత్తిడికి గురికావద్దని, వ్యక్తిగత పరిశుభ్రత, సంక్రమిత వ్యాధుల గురించి విద్యార్థినిలకు ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఆనంద్, పాఠశాల హెచ్‌ఎం వనజారెడ్డి, ఎఎన్‌ఎం, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రాజు

ఆర్మూర్‌రూరల్, మార్చి18(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ మహిళా ప్రాంగణంలో గల మహాత్మజ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మంగళవారం మున్సిపల్ కమిషర్ రాజు పరిశీలించారు. వేసవికాలంలో విద్యార్థినిల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నాణ్యతతో కూడిన సరుకులు తీసుకొని రుచికరమైన భోజనాన్ని విద్యార్థినిలకు అందజేయాలని ప్రిన్సిపాల్ సృజనకు సూచించారు. అనంతరం అటెండెన్స్ రిజిష్టర్, వంట గదిలోని కూరగాయలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

● ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి

ఆర్మూర్‌టౌన్: వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతీ హెల్త్ సెంటర్‌లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. మంగళవారం పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ బస్తీ దావఖానను ఆయన సందర్శించారు. డయేరియా, తదితర వాటికి సంబం.దించిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. అలాగే రక్త పరీక్షలకు వచ్చిన రోగి వివరాలను అడిగితెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, అధికారులు, తదితరులు ఉన్నారు.

రేపటి నుంచి కొనుగోలు కేంద్రాలు

వర్ని,మార్చి18(ఆంధ్రజ్యోతి):వర్నిమండలంలో గురువారం నుంచి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వర్ని విండో చైర్మన్ నామాల సాయిబాబా తెలిపారు.రైతులు ఆరుగాలం శ్రమించిపండించిన పంటను దళారులపాలు చేసి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలని ఆయన కోరారు.ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కృషితో అన్నదాతలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్లాట్ కబ్జాకు గురైందని నిరసన

ఆర్మూర్‌టౌన్, మార్చి18(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని టీచర్స్‌కాలనీలో తమ ప్లాటు కబ్జాకు గురైందని కుటుంబసభ్యులు టెంటు వేసుకొని నిరసన తెలిపారు. గత సంవత్సరం మున్సిపల్ కార్యాలయంలో లే అవుట్ నెంబర్ 388/83లోని 74, 89వ నెంబర్ ప్లాట్లను కబ్జాదారులు కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో తమ ప్లాట్‌లో టెంట్ వేసి నిరసన చేస్తున్నామని భూ బాధితులు జెస్సు అనిల్‌తో పాటు వారి కుటుంబసభ్యులకు తెలిపారు.

చెత్తను కాల్చొద్దని పంచాయతీ అధికారికి వినతి

వర్ని,మార్చి18(ఆంధ్రజ్యోతి): వర్ని మండలంలోని సత్యనారాయణ పురం గ్రామంలోని డంపింగ్ యార్డ్ సమస్యలపై గ్రామస్థులు మంగళవారం పంచాయతీ అధికారికి వినతిపత్రం సమర్పించారు. చెత్తను కాల్చకుండా సక్రమంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దామినేని నాగేశ్వర్ రావు, నామాల జానకి రామయ్య, సత్యనారాయణ, గుళ్లపల్లి వెంకన్న, రామావత్ నరేష్, మీరాబాయ్, ఓంకార్, యోహాను, సాయిబాబు, మార్ని రాజేష్, కంది పోశెట్టి, విఠల్, సురేష్, మాలిపటేల్ ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట మేకల సంత వేలం రూ.61లక్షల 31వేలు

● గత సంవత్సరం కంటే జీపీకి రూ.20లక్షల 81వేల అదనపు ఆదాయం

నవీపేట,మార్చి18(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొంది నవీపేటలో ప్రతి శనివారం జరిగే మేకల సంతకు మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో 61.31లక్షలకు నవీపేటకు చెందిన రియాజ్ హైమద్ సంతను వేలంపాట ద్వారా దక్కించుకున్నాడు. ఈ వేలంపాటలో 105మంది ఒక్కొక్కరు లక్ష రూపాయల చొప్పున డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొన్నారు. గత సంవత్సరం మేకల సంత వేలంపాట 40.50లక్షలకు పలికింది. ఈ సంవత్సరం గ్రామ పంచాయతీకి మేకల సంత ద్వారా 20.81లక్షల అదనపు ఆదాయం సమకూరనుంది. అలాగే ప్రతి శుక్రవారం జరిగే వారాంతపు సంతకు 17మంది లక్ష రూపాయల చొప్పున డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొన్నారు. ఇందులో నవీపేటకు చెందిన డీ.సతీష్ 14.01లక్షలకు వారాంతపు సంతకు దక్కించుకున్నాడు. గత సంవత్సరం వారాంతపు సంత కేవలం 5 లక్షల కు మాత్రమే వేలంపాట పలికింది. ఈ సంవత్సరం వారాంతపు సంత ద్వారా 9.01లక్షల అదనపు ఆదాయం గ్రామ పంచాయతీకి సమకూరనుంది. సులభ్ కాంప్లెక్స్ నిర్వహణకు వేలంపాట నిర్వహించగా అప్‌సెట్ ధర రాకపోవడంతో వేలంపాటను వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగనాథ్, ఎంపీవో రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఎస్ఐ వినయ్ ఆధ్వర్యంలో వేలంపాట కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం

పెద్ద కొడప్‌గల్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): పెద్ద కొడప్‌గల్ సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శనగ కొనుగోలు కేంద్రాన్ని అధ్యక్షులు హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు హన్మంత్ రెడ్డి మట్లాడుతు ర బీ సీజన్‌లో రైతులు తాము పండించిన పంటకు గిట్టుబాటు కల్పించాలనే ఉద్దేశ్యంతో శనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మకుండ నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి అమ్ముకోవాలని సూచించారు. ప్రభుత్వం శనగకు క్వింటాలుకు రూపాయలు 5650 గా నిర్ణయించడం జరిగిందని, ఒక ఎకరానికి 6.29 క్వింటాళ్ల శనగలకు అమ్ముకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షులు సంగారెడ్డి, డైరెక్టర్ నాగి రెడ్డి, సీఈవో సందీప్ కుమార్, ఏఈవోలు రూప, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ

మద్నూర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించిన ప్రభుత్వం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అంధత్వ నివారణ, రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కిషోర్, ప్రముఖ పద్యకవి వెంకట్, వైద్యసిబ్బంది లావణ్య, జ్యోతి, శివకళ పాల్గొన్నారు.

తల్వేదలో 20న ఇసుక వేలం

నందిపేట, మార్చి18(ఆంధ్రజ్యోతి): నందిపేట మండలంలోని తల్వేద గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 120ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకకు ఈనెల 20న బహిరంగ వేలం వేస్తున్నట్టు మండల తహసీల్దార్ ఆనంద్ తెలిపారు. వేలంపాటలో పాల్గొనే వారు రూ.20వేల దరవత్తు చెల్లించాలని, ఇసుక వేలం పూర్తయిన తర్వాత మొత్తం డబ్బులు చెల్లించి ఇసుకను సరఫరా చేసుకోవాలని సూచించారు.ఈనెల 20న తల్వేద గ్రామపంచాయతీలో ఉదయం 11గంటలకు వేలం పాట జరుగుతుందని, వేలంలో పాల్గొనే వారు ఇసుకను ముందుగానే పరిశీలించుకోవచ్చని అధికారులు సూచించారు.

పుత్‌పాత్ అక్రమణల తొలగింపు

నిజామాబాద్ అర్బన్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ ఆధ్వర్యంలో మంగళవారం నిజామాబాద్ నగరంలో దేవీ రోడ్డు మరియు రైల్వే స్టేషన్ రోడ్డులో ఫుట్‌పాత్ లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణాలను ట్రాఫిక్ ఏసీపీ, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి అక్రమాణలను తొలగించారు. ట్రాఫిక్‌కు అంతరాయాలు కలగకుండా చేశారు.

సైన్స్ ల్యాబ్ పరికరాల అందజేత



బాల్కొండ పాఠశాలకు సైన్స్ ల్యాబ్ పరికరాల అందజేస్తున్న ఎంఈవో

ముప్కాల్, మార్చి18(ఆంధ్రజ్యోతి): పీఎం శ్రీయోజన పథకం కింద మంజూరైనా రూ.6లక్షల విలువైన సైన్స్ ల్యాబ్ పరికరాలను మంగళవారం జిల్లా పాఠశాలకు ఎంఈవో బట్టు రాజేశ్వర్ అందజేశారు. పాఠశాలలో సైన్స్ ల్యాబ్ కోసం ఒక్కో పాఠశాలకు రూ.16లక్షలు మంజూరయ్యాయని, విద్యార్థులను ఇన్నోవేటర్‌గా తీర్చిదిద్దాలం అన్న దర్శనీకతలో అటల్ ఇన్నోవేషియన్ మిషన్ భారతదేశంలో ప్రయోగాత్మకంగా పాఠశాలలో అటల్ ఇంటరింగ్ ల్యాబోరేట రీలను ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు.విద్యార్థుల మనస్సులో ఉత్సుకత, సృజనాత్మకత, డిజైన్ మైండ్‌సెట్, కంప్యూటరేషన్ తింకింగ్, అడప్ట్ లర్నింగ్, ఫిజికల్ కంప్యూటరింగ్ మొదలైన నైపుణ్యాలను పెంపొందించడం, ల్యాబ్‌లు, త్రీడి ప్రింటర్‌లు, రోబోటిక్ ఎలక్ట్రానిక్ టూల్స్, ఎలక్ట్రానిక్ డవలప్‌మెంట్ సెన్సర్స్ మొదలైన ల్యాబ్‌పరికరాలు, సృజనాత్మకతను రేకెత్తించడానికి పా ఠ్యాంశాలు, అభ్యాసానికి మించి ముందుకు సాగడానికి రూపొందించ బడ్డా యన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మేకల సంతలో సౌకర్యాలు కల్పించాలి



వేలంపాట కేంద్రం వద్ద అధికారులను నిలదీస్తున్న సభ్యులు

నవీపేట,మార్చి18(ఆంధ్రజ్యోతి): నవీపేటలో ప్రతి శనివారం నిర్వహించే మేకల సంతలో సరైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ పలువురు స్థానిక యువకులతో పాటు జిల్లా ఆరె కటికె సంఘం సభ్యులు అధికారులను నిలదీశారు. మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మేకల సంతకు వేలంపాట ప్రారంభిస్తుండగా పలువురు స్థానిక యువకులు, ఆరె కటికె సంఘం సభ్యులు అధికారులను నిలదీశారు. రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందిన నవీపేట మేకల సంతకు రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక తదితర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున మేకల క్రయ, విక్రయదారులు వస్తుంటారని, ప్రస్తుతం సంత నిర్వహిస్తున్న స్థలం ఏ మాత్రం సరిపోవడం లేదని వారు పేర్కొన్నారు. వాహనాల పార్కింగ్‌కు ఇబ్బందిగా ఉందని ప్రతి వారం సంతకు వచ్చిన వాహనాలు చోరీకి గురవుతున్నాయని, సంతలో కనీస సౌకర్యాలు లేవని వారు ఆరోపించారు. వెంటనే ప్రస్తుతం నిర్వహిస్తున్న సంత స్థలం నుండి గ్రామ శివారులోని మరో ప్రత్యామ్నాయ స్థలంలో మేకల సంతను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. దీంతో కొద్దిసేపు వేలంపాట నిర్వహణ నిలిచిపోగా సంతలో సరైన సౌకర్యాలు కల్పిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో వేలంపాట యధావిధిగా కొనసాగింది.

విద్యార్థులు పరీక్షలంటే భయం వీడాలి



మోతెలో వీడ్కోల సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం వైద్యగణేష్

వేల్పూర్, మార్చి18(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉత్సహంగా ఉల్లాసంగా ఇష్టపడి చదువుతూ పరీక్షలు రాయాలని, పరీక్షలంటే ముందుగా భయం విడాలని వేల్పూర్, మోతె పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజన్న, వైద్య గణేష్‌లు సూచించారు. మంగళవారం వేల్పూర్, మోతె పాఠశాలల్లో 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు విడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మోతెలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్‌క్లబ్ రిజినల్ చైర్మన్ మాదరి రాజన్న హాజరై పదో తరగతి రాసే విద్యార్థులకు పరీక్షలు రాసే ముందు అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అన్నపూర్ణ ట్రస్ట్ నుంచి మంచి పారితోషికం అందజేస్తామని ట్రస్ట్ చైర్మన్ రాజన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో వీడీసీ స్పీకర్, పీఆర్‌టీయూ నాయకులు దేవానందం, శైలజ, శర్మ, గంగాధర్, అనిత రాణి, ఉపాధ్యా యులు కృష్ణవేణి, గణేష్, మహేందర్, రత్నం, స్రవణశ్రీ, కవిత, సురేష్, పాల్గొన్నారు.

కుకునూర్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల వితరణ

వేల్పూర్ మండలం కుకునూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న పతాని గంగాధర్ పదోతరగతి విద్యార్థులకు మంగళవారం పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం హరిచరణ్, ఉపాధ్యాయులు శ్రీధర్‌రావు, మల్కన్న, నాగరాజు, రవీందర్, అశోక్, చరణ్‌దాస్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

● ధర్మారావుపేట పాఠశాలలో వీడ్కోల్ సమావేశం

సదాశివనగర్: మండలంలోని ధర్మారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోల్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈవో యోసప్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని ఉపాధ్యాయుల సలహాలు, సూచనలతో ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు,గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. గ్రామానికి చెందిన సామల అరుణ్‌కుమార్ ఆర్థికసహాయంతో పరీక్ష అట్టలు,హెల్పింగ్ బ్రిడ్జ్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో అందించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కల్చరాల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్, బొంపల్లి హెడ్మాస్టర్ కోటేశ్వర్‌రావు, ఉపాధ్యాయబృందం నరేందర్, నిత్యజీవలత, జాస్మిన్, దయానంద్, అన్వర్,జయపాల్‌రెడ్డి, స్వామి,రాజు, సుగుణ,తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్:ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అన్నపూర్ణ స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. . 10జీపీఏ సాధించిన విద్యార్థులకు ట్రస్ట్ తరఫున ప్రోత్సహక బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిప్రిలో:మండలంలోని పిప్రి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ అధ్యక్షుడు రజనీష్‌కిరాడ్ మంగళవారం పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం విశ్వనాథ్, రోటరీ కార్యదర్శి రాస ఆనంద్, కోశాధికారి శశిధర్, ప్రవీన్‌పవార్, రాధకిషన్, లక్ష్మీనారాయణ, తులసీ, ఖాందేశ్ సత్యంలు పాల్గొన్నారు.

డొంకేశ్వర్:మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదోతరగతి విద్యార్థులకు విడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, సదానంద్,పాల్గొన్నారు.

తొండాకూర్: డొంకేశ్వర్ మండలం తొండాకూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతికి చెందిన 56మంది విద్యార్థులకు మంగళవారం అదే గ్రామానికి చెందిన గోదాల స్వామి పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం లింగారెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో హుండీ లెక్కింపు

బోధన్‌రూరల్,మార్చి18(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలో ఏకచక్రేశ్వరాలయంలో మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.3లక్షల 2వేల 990 ఆదాయం సమకూరిందని దేవాదాయ శాఖ ఇన్స్‌స్పెక్టర్ కమల, ఈవో రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ హరికాంత్ చారి, హనుమాన్ మందిరం కమిటీ చైర్మన్ గుండెటి శంకర్, వేద పండితులు గణేష్ మహరాజ్, ప్రవీణ్ మహరాజ్, మహేష్ మహరాజ్, మధుసూదన్, సుధాకర్‌లతో ధర్మకర్తలు బోదు శేఖర్, గుంత శంకర్, కమల భూమేష్, సింగం లక్ష్మణ్‌లతో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

హరితహారానికి మొక్కలు సిద్ధం చేయాలి

భీర్కూర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): హరితహారం కార్యక్రమంలో భాగంగా వచ్చే వర్షాకాలంలో మొక్కలు నాటేందుకు వీలుగా మొక్కలు సిద్ధం చేసి ఉంచాలని మండల స్పెషల్ ఆఫీసర్ అనీల్ కుమార్ ఉపాధి హామి సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఆయన ఎంపిడిఓ భాను ప్రకాష్‌తో కలిసి తిమ్మాపూర్ గ్రామంలో పర్యటించారు. గ్రామ శివారులో ఏర్పాటు చేసిన హరితహారం నర్సరీ, కంపోస్టు షెడ్, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంపిడిఓ భాను ప్రకాష్, జీ పీ కార్యదర్శి నవీన్, ఉపాధి సిబ్బంది తదితరులు ఉన్నారు.

చేపల వేటకు వెళ్లి జాలరి మృతి

భీమ్‌గల్‌రూరల్, మార్చి18(ఆంధ్రజ్యోతి): మండలంలోని సిద్దపల్లి గ్రామంలో తోపారం బోర్రన్న (49) అనే వ్యక్తి మంగళవారం గ్రామంలోని చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి చేపల కోసం వేసిన వల కళ్ళకు చుట్టుకొని నీటిలో మునిగి ఊపిరి అడక మృతి చెందినట్టు భీమ్‌గల్ ఎస్సై మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ప్రతీరోజు చేపలు పట్టి అమ్ముకొని జీవనోపాధిని సాగిస్తున్నాడు. మృతుడికి వివాహం కాలేదు. అతని సోదరి ఎల్లాల సిద్దపల్లి లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు ఎస్సై మహేష్ తెలిపారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో ఎనమిది మందికి ఒక రోజు జైలు


బోధన్‌రూరల్,మార్చి18(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలో మద్యం తాగివాహనం నడిపిస్తున్న 8మందిని సోమవారం గుర్తించి మంగవారం కోర్టులో హజరుపర్చగా న్యాయమూర్తి ఒకరోజు జైలుశిక్ష విధించారని బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. పట్టణంలోని ఆజాంగంజ్‌లో పక్క పక్క ఇళ్లగల కుటుంబ సభ్యులు చిన్నచిన్న గొడవలతో పబ్లిక్ న్యూసెన్స్ చేస్తుండగా నలుగురు మహిళలను,ముగ్గురు పురుషులను కూడా కోర్టులో హజరుపర్చగా వారికి కూడాన్యాయమూర్తి ఒకరోజు జైలుశిక్ష విధించారని వివరించారు.

నగరంలో తొమ్మిది మందికి ఒక రోజు జైలు

నిజామాబాద్ అర్బన్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య ఆదేశాల మేరకు నిజామాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించగా 42 మంది పట్టుబడగా వారిని మంగళవారం మార్నింగ్ కోర్టులో హాజరు పర్చగా రెండో క్లాస్ న్యాయాధికారి నూర్జహాన్ బేగం పలు శిక్షలను విధించినట్లు అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ రాజావెంకటరెడ్డి తెలిపారు. వీరిలో 9 మందికి జైలు శిక్ష విధించగా 33 మందికి జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. ప్రజలు మద్యం తాగివాహనాలు నడపరాదని వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు.

సకాలంలో రుణాలు చెల్లించి వడ్డీ రాయితీ పొందాలి

మోస్రా,మార్చి18(ఆంధ్రజ్యోతి): మోస్రా మండలంలోని చింతకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జనరల్ బాడీ సమావేశం గుడిపల్లి గంగారెడ్డి అధ్యక్షతన పాలకవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రైతులు సకాలంలో రైతు రుణాలు కట్టుకుని వడ్డీ రాయితీ పొందాలని సూచించారు. కాల పరిమితి దాటితే అధిక వడ్డీతో రైతులు నష్టపోతారని సకాలంలో రుణాలు చెల్లించి అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. రైతులు వివిధ అంశాలపై తీర్మానాలు చేశారు. రైతు రుణాలు రెండు లక్షల వరకు వెంటనే ఇవ్వాలని, రైతు భరోసా సకాలంలో చెల్లించాలని, గిట్టుబాటు ధరతో పాటురూ. 500 బోనస్ ఇచ్చే అంశాన్ని వెంటనే రైతులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈవో అశోక్

చదువుతోపాటు అన్నిరంగాల్లో రాణించాలి: డీఈవో

ఏర్గట్ల, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాల్లో రాణించాలని జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. సోమవారం రాత్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈవో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు సాంస్కృతిక, కార్యక్రమాలు వారి సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడుతాయని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణచారి, ఎంఈవో ఆనంద్‌రావు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, వీడీసీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష

● డీఈవో అశోక్

నిజామాబాద్ అర్బన్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మోడల్ స్కూళ్లలో 2025-26 విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతి, 7, 8, 9, 10 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశ పరీక్ష ద్వారా అడ్మిషన్లు పొందే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20 వరకు 6 నుంచి 10వ తరగతి వరకు అడ్మిషన్ కొరకు దరఖాస్తులు తీసుకుంటామని పేర్కొన్నారు. ఏప్రిల్ 21 నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన కోరారు. ప్రవేశ పరీక్ష తేదీని ఏప్రిల్ 27వ తేదీకి వాయిదా వేశామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు దరఖాస్తులను తెలంగాణఎంఎస్. సిజిజి.జివోవి.ఇన్ ద్వారా చేసుకోవాలని పేర్కొన్నారు.


ఏఐ తరగతులను పరిశీలించిన ఎంఈవో

భీమ్‌గల్‌రూరల్, మార్చి18(ఆంధ్రజ్యోతి): మండలంలోని చేంగల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల్లో అమలు చేయబడుతున్న ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) కంప్యూటర్ ఆధారిటి తరగతులను మంగళవారం మండల విద్యాధికారి స్వామి పరిశీలించారు. ఈ తరగతులు మూడవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు సి గ్రేడ్‌లో ఉన్న విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, గణితం తదితర సబ్జెక్టులకు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు. ఆయన వెంట పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, విజయలక్ష్మీ, గీత, తదితరులు ఉన్నారు.


పొంగిపొర్లుతున్న పోచారం ప్రాజెక్టు (ఫైల్)



పోచారం ప్రాజెక్టులో బోటు షికారు చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు (ఫైల్)


ప్రాజెక్టు అలుగు వద్ద పర్యాటకుల సందడి (ఫైల్)

మారనున్న పోచారం దశ

● ప్రభుత్వ పరిశీలనలో పోచారం ప్రాజెక్టు రిజర్వాయర్ పర్యాటక అంశం ● పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని అసెంబ్లీలో పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటన

● హర్షం వ్యక్తంచేస్తున్న కామారెడ్డి - మెదక్ జిల్లాల ప్రజలు ● ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు కృతజ్ఞతలు తెలిపిన నియోజకవర్గ ప్రజలు

నాగిరెడ్డిపేట, మార్చి18 (ఆంధ్రజ్యోతి): నిజాం ప్రభుత్వ హయాంలో నిర్మితమైన పోచారం ప్రాజెక్టు రిజర్వాయర్‌కు మంచిరోజులు రానున్నాయి. రిజర్వాయర్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరిచే దిశగా ప్రస్తుత రేవంత్‌రెడ్డి సర్కార్ అడుగులు వేస్తోంది. దీంతో ఇక పోచారం ప్రాజెక్టు దశ మారనుందని కామారెడ్డి, మెదక్ జిల్లాల ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు అన్ని హంగులున్నా గత ప్రభుత్వాలు, పాలకులు దీనిగురించి పట్టించుకోలేదు. ప్రస్తుత ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు తీవ్రకృషి చేస్తున్నారు. దీనిలో భాగంగానే సోమవారం అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోచారం ప్రాజెక్టు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పర్చాలనే అంశాన్ని సభాముఖంగా ప్రస్తావిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఇటీవలే పోచారం ప్రాజెక్టును సందర్శించి వెళ్లిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లికృష్ణారావు అసెంబ్లీలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యేకు సమాధానమిస్తూ పోచారం ప్రాజెక్టును పర్యాటకంగా అభివృద్ధి చేసే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. పోచారం ప్రాజెక్టులో రవాణా, బోటింగ్, పార్కింగ్, చిన్నపిల్లల కోసం ఆట వస్తువుల ఏర్పాటు తదితర అంశాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుందని, పోచారంను పర్యాటకంగా అభివృద్ధి పరుస్తామని మంత్రి తెలిపారు. దీంతో రేవంత్ సర్కార్ హయాంలో పోచారం ప్రాజెక్టు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందనుందని కామారెడ్డి, మెదక్ జిల్లాల ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమైక్యాంధ్రాలో ఆంధ్ర పాలకుల ఆధ్వర్యంలో నిధుల మంజూరు లోనూ, పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయడంలోనూ పోచారం ప్రాజెక్టుపూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ప్రత్యేక తెలంగాణరాష్ట్రం ఏర్పడితే పోచారం ప్రాజెక్టు దశ మారుతుందని ఈ ప్రాంతం ప్రజలు ఎంతగానో ఆశించారు. కానీ పదేళ్ల అధికారంలో ఉన్నా కేసీఆర్ ప్రభుత్వం పోచారం ప్రాజెక్టును పట్టించుకోలేదు.

నిత్యం పర్యాటకుల సందడి

కామారెడ్డి, మెదక్ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో పోచారం గ్రామం వద్ద పోచారం ప్రాజెక్టు ఉంది. వర్షాకాలంలో ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నీటితో నిండితే ప్రాజెక్టు పొంగిపొర్లుతుంది. ప్రాజెక్టు కట్టపై నుంచి అలుగుపారుతున్న నీటి దృశ్యాన్ని చూసేందుకు దూరప్రాంతాల నుంచి పర్యాటకులు ఇక్కడికి తరలివస్తారు. ప్రాజెక్టు పొంగిపొర్లుతున్న సమయంలో ఈప్రాజెక్టు పర్యాటకులతో నిండి ఉంటుంది. కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, హైదరాబాద్ తదితర దూర దూర ప్రదేశాల నుంచి వందలాదిగా పర్యాటకులు తరలిరావడంతో సందర్శకులతో ప్రాజెక్టు ప్రాంతమంతా కిటకిటలాడుతుంది.

● ప్రాజెక్టు మధ్యన అందమైన ఐలాండ్

పోచారం ప్రాజెక్టు మధ్యన అందమైన ఐలాండ్ ఉంది. ప్రాజెక్టులో చుట్టూ నీరుండి ప్రాజెక్టు మధ్యన చిన్న గుట్ట ప్రదేశం ఉంది. కొన్ని ఎకరాల విస్తీర్ణంలో ఈ గుట్ట వ్యాపించి ఉంది. ఈ గుట్ట ప్రదేశం నుంచి చూస్తే చుట్టూ ప్రాజెక్టు నీరు కళకళలాడుతూ ప్రాజెక్టుఅందాలు కనిపిస్తాయి. ఈ ఐలాండ్ ప్రదేశానికి వెళ్లేందుకు ఎలాంటి బోట్ సౌకర్యం లేనందున పర్యాటకు లేవ్వరు ఈ ప్రాంతానికి వెళ్లడం లేదు. ఇటీవల రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పోచారం ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన సందర్భంగా హైదరాబాద్ నుంచి టూరిజంశాఖ ద్వారా ప్రత్యేక బోట్‌ను పోచారం ప్రాజెక్టుకు తెప్పించారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, కలెక్టర్ అశిష్ సంగ్వాన్‌తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు బోటులో షికారు చేస్తూ ఐలాండ్ ప్రాంతం వరకు వెళ్లి వచ్చారు.

● ప్రాజెక్టు పక్కనే పోచారం అభయారణ్యం

పోచారం ప్రాజెక్టు పక్కనే పోచారం అభయారణ్యం ఉంది. వన్యప్రాణి సంరక్షణకేంద్రం ఉంది. ఈ అభయా రణ్యంలో వివిధరకాల వన్యప్రాణులున్నాయి. వన్యప్రాణి సంరక్షణ కేంద్రం వద్ద జింకల ప్రత్యుత్పత్తి కేంద్రం ఉంది. ఇందులో జింకల ప్రత్యుత్పత్తి జరుపుతారు. ఈ పోచారం అభయారణ్యంలో చిరుత పులులు, ఎలుగుబంట్లు, నీల్ గాయ్‌లు, జింకలు, నెమళ్లు, కుందేళ్లు, అడవి పందులు, తదితర రకాల వన్యప్రాణులున్నాయి. పోచారం ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన పర్యాటకులందరూ ఈ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని సందర్శిస్తారు. వన్యప్రాణులను చూసి, ఇక్కడి వాతావరణాన్ని, ఆహ్లాదాన్ని చూసిఎంతగానో ఆనందిసారు. రేవంత్‌రెడ్డి సర్కార్ పోచారం ప్రాజెక్టును వెంటనే పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచాలని ఈ ప్రాంతం ప్రజలు కోరుతున్నారు. పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా ఏర్పాటుచేసే అంశాన్ని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం పట్ల ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేను అభినందిస్తున్నారు. ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.


పోచారం అభయారణ్యం ముఖ ద్వారం


పోచారం ప్రాజెక్టు మధ్యన ఐలాండ్ దృశ్యం


పోచారం అభయారణ్యంలో కృష్ణజింక


రన్నరప్‌గా గెలుపొందిన నిజామాబాద్ జట్టుకు కప్‌ను అందజేస్తున్న వొడితెల ప్రణవ్, ఏసీపీ శ్రీనివాస్‌జీ తదితరులు

హుజూరాబాద్‌లో రాష్ట్రస్థాయి హాకీ పోటీలు

● విజేతగా మెదక్.. రన్నరప్‌గా నిజామాబాద్ జట్టు

హుజూరాబాద్, మార్చి18 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని హైస్కూల్ మైదానంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు చివరి రోజు మంగళవారం హోరాహోరీగా సాగాయి. క్రీడల్లో భాగంగా కరీంనగర్, మెదక్, హైద్రాబాద్, నిజామాబాద్ జట్లు సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. మొదటి సెమీఫైనల్స్‌లో కరీంనగర్‌పై మెదక్ 3-1తో విజయం సాధించి ఫైనల్‌కు చేరింది. రెండో సెమీఫైనల్స్ హైద్రాబాద్‌పై నిజామాబాద్ 1-0తో విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. థర్డ్ ఫేస్ కోసం హైద్రాబాద్, కరీంనగర్ జట్లు తలపడగా ఇరుజట్లు చెరొక గోల్ చేయడంతో డ్రాగా ముగిసింది. ఎంప్లైర్లు స్ట్రోక్ ద్వారా విజేతను నిర్ణయించేందుకు ఇరుజట్ల కెప్టెన్లతో సంప్రదించి నిర్ణయం తీసుకున్నారు. హైద్రాబాద్‌లో 4గోల్స్ చేయగా, కరీంనగర్2 గోల్స్ చేయడంతో హైద్రాబాద్ గెలిచింది. ఫైనల్‌మ్యాచ్‌లో మెదక్- నిజామాబాద్ జట్లు పోటీపడగా 4-1తో మెదక్ విజయం సాధించి విజేతగా నిలిచింది. రన్న రప్‌గా నిజామాబాద్, మూడో స్థానంలో హైద్రాబాద్ సరిపెట్టుకుంది. గెలుపొందినజట్లకు హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్, ఏసీపీ శ్రీనివాస్‌జీ, అర్గనైజర్లు బహుమతులు ప్రదానం చేశారు.

వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

ముప్కాల్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఈనెల 21 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనకు ముప్కాల్ మండలంలోని కస్తూర్బా పాఠశాల ముప్కాల్, రెంజర్ల హైస్కూళ్లలో ఉపాధ్యాయులు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యార్థులపై ప్రత్యేక దృష్టితో స్పెషల్ క్లాసులు నిర్వహించాలని ఆదేశించింది. ప్రతీ పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రధానోపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో సెలబస్ పూర్తిచేసి ఉపాధ్యాయులు మూడుసార్లు రివిజన్ చేయించారు. ముప్కాల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలుకు దీటుగా పోటీపడుతున్నారు. ముప్కాల్ హైస్కూల్‌లో 109మంది విద్యార్థులు రెంజర్ల ప్రభుత్వ పాఠశాలల్లో 16మంది విద్యార్థులు, కస్తూర్బ పాఠశాలల్లో 41 మంది విద్యార్థులు పరీక్షకు సిద్ధమవుతున్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం 8గంటల నుంచి 9గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 6గంటల వరకు ప్రత్యేక బోధన చేయడంతో ఉపాధ్యాయులు వారి సందేహాలను నివృత్తి చేస్తున్నారు. పరీక్షలకు ఏలా సిద్ధం కావాలో మేళకువలను నేర్పుతున్నారు. పరీక్షల సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలు వివరిస్తూ పరీక్షలంటే విద్యార్థులకు భయం కలుగకుండా మనోధైర్యాన్ని నూరి పోస్తున్నారు. ప్రతీ విద్యార్థి ఇచ్చిన ప్రశ్నకు జవాబు వస్తుందా లేదా తేల్చేందుకు సెలబస్ స్పెషల్ టెస్టులు, గ్రాండ్ టెస్టులు పెట్టారు. పదవ తరగతి పరీక్షల్లో ప్రతీ విద్యార్థి అత్యధిక మార్కులు సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు వారిని సిద్ధం చేశారు.

టీయూలో బాలికలకు నూతన వసతి గృహం

నిర్మించేది ఎన్నడో?

● తెలంగాణ యూనివర్సిటీలో బాలికలకు వసతి కరువు ● ఒకే హాస్టల్ భవనంలో 500 మందికి వసతి

● 300 మందికి సరేపోయే భవనంలో 500 మంది.. ● ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులు ● ప్రకటనకే పరిమితమైన నూతన వసతి గృహ భవన నిర్మాణం

డిచ్‌పల్లి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర అవతరణకు ముందే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం పేరుతో ఉన్న ఏకైక యూనివర్సిటీ ఈ డిచ్‌పల్లి తెలంగాణ యూనివర్సిటీ. ఇంత ఘనమైన పేరున్న ఈ విశ్వవిద్యాలయంలో బాలికలు తీవ్రమైన వసతి ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రం అవతరించి 11 ఏళ్లు గడిచినా వర్సిటీలో బాలికల వసతి సమస్య నేటికీ తీరడం లేదు. విద్యార్థులు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు, రాష్ట్ర గవర్నర్‌కు పలుమార్లు వినతిపత్రాలు అందించినా సమస్య పరిష్కారం కావడంలేదు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి విద్యార్థినులు ఇక్కడికి పీజీ, ఉన్నత చదువుల కోసం వస్తుంటారు.

● ఎనిమిదేళ్లుగా వేధిస్తున్న సమస్య

గత 8 సంవత్సరాల కాలంగా ఈ హాస్టల్ సమస్య తీవ్రంగా వేధిస్తున్న ప్రభుత్వ, పెద్దలు, ఉన్నత విద్యామండలి స్పందించకపోవడంతో విద్యార్థినులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. పీజీ కోర్సుల్లో అన్నివిభాగాల్లో విద్యార్థినులే అధికశాతం సీట్లు పొందగా 100 శాతం సీట్లలో 72 మంది విద్యార్థినులే సీట్లు సాధిస్తున్నారని వర్సిటీ అధికారులే చెబుతున్నారు. వర్సిటీలోని బాలికల హాస్టల్‌లోని ఒక్కో గదిలో 5 నుంచి ఆరుగురు ఉండాల్సి ఉండగా 10 నుంచి 15 మంది సర్దుబాటు చేసుకుంటున్నారు. తెలంగాణ యూనివర్సిటీలో 1851 మంది విద్యార్థులు పీజీ కోర్సుల్లో చేరగా అందులో 1226 మంది బాలికలు పీజీ కోర్సులో ప్రవేశం పొందారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పీజీ కోర్సుల్లో బాలికలు ఎక్కువగా చేరుతుండటంతో హాస్టల్ వసతి ఇబ్బందిగా మారుతుంది. దీంతో యూనివర్సిటీ అధికారులు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులో చేరే విద్యార్థులకు హస్టల్ వసతి కల్పించకుండా ఒత్తిడిని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. గత పదేళ్ల క్రితం 300 మంది కోసం నిర్మించిన బాలికల హాస్టల్‌లో ప్రస్తుతం 500 మంది ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కెమిస్ట్రీ, తెలుగు, ఇతర డిపార్టుమెంట్‌లలో 30 నుంచి 60 సీట్లకు పెంచిన హాస్టల్ వసతి మాత్రం పెంచడం లేదని దీంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని విద్యార్థినులు వాపోతున్నారు. గతంలో విశ్వవిద్యాలయానికి రాష్ట్ర గవర్నర్ హోదాలో ఉన్న తమిళిసై సౌందరరాజన్ సందర్శించి సమయంలో విద్యార్థులు బాలికల హాస్టల్ ఏర్పాటుచేయాలని ఆమెకు తమ గోడు వెళ్లబోసుకు న్నారు. వెంటనే సమస్యను పరిష్కరించేందుకు స్వయంగా హాస్టల్ సందర్శించిన గవర్నర్ హామీ ఇచ్చి ఏడాదిన్నర గడిచినా హాస్టల్ వసతి నిర్మాణానికి ముందడుగు పడలేదు. ఇప్పటికైనా జిల్లా శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, పార్లమెంట్ సభ్యుడు వసతి గృహం ఏర్పాటు పట్ల ప్రత్యేక చొరవ చూపాలని విద్యార్థినులు కోరుతున్నారు.


టీయూ కళాశాల భవనం


టీయూ బాలికల హాస్టల్ ఇదే..


టీయూ స్వాగత తోరణం

మంజూరైందని చెప్తున్నా పనుల ఊసే లేదు..

తెలంగాణ యూనివర్సిటీకి బాలికల హస్టల్ మంజూరు అయిందని వర్సిటీ అధికారులు చెబుతున్నా ఇంతవరకు పనులు ప్రారంభం కావడం లేదు. మంజూరు అ1యిందని చెబుతున్న కానీ ఆ వైపు ముందడుగు పడటం లేదని, చాలా రోజుల నుంచి అధికారులు ఇలాంటి ప్రకటనలు చేస్తూ కాలయాపన చేస్తున్నరని విద్యార్థి సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ డిపార్టుమెంట్ ల ద్వార వర్సిటీకి రెండు బాలికల హాస్టల్ మంజూరయ్యాయి. అందుకు సంబంధించి మంజూరు పత్రాలను ప్రస్తుతం రిజిస్ట్రార్‌గా ఉన్న యాదగిరి నాటి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా రవీంద్రభారతిలో అం దుకున్నా రు. ఆ ఫైల్ ఎటుపోయిందో ఉన్నతాధికారులకే తెలియాలి.

నిర్మాణ పనులపై ఉన్నతాధికారులతో మాట్లాడుతా

● టీయూ వీసీ యాదగిరి రావు

రూసా ద్వారా హస్టల్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. త్వరలో టెండర్లు పిలుస్తాం. ఈ విషయంలో ఉన్నతాధికారులతో త్వరలో సమావేశమై చర్చిస్తా.

పోస్టాఫీసు భవనాలు మంజూరు చేయండి



ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన మద్నూర్ బీజేపీ నాయకులు

మద్నూర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి) : జుక్కల్ నియోజకవర్గంలో బిచ్కుంద, జుక్కల్ మండలాలకు పోస్టాఫీసు నూతన భవనాలు మంజూరు చేయాలని జుక్కల్ బీజేపీ సోషల్ మీడియా పార్లమెంట్ కన్వీనర్ అజయ్ తమ్మేవారు కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్యని కలిసి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ఢిల్లీలో ఆయన నివాసంలో కలిసి జుక్కల్ నియోజకవర్గంలోని జుక్కల్, బిచ్కుందలో పోస్టాఫీసు నూతన భవనాలను మంజూరు చేయాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అలాగే మద్నూర్ పోస్టాఫీసులో శాశ్వత ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు.

ఆలయ కమిటీ చైర్మన్‌గా కమలాకర్‌రెడ్డి



నియామక పత్రం అందిస్తున్న షబ్బీర్‌అలీ

మాచారెడ్డి, మార్చి 18(ఆంధ్రజ్యోతి): మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా రెండోసారి కమలాకర్‌రెడ్డి నియమించబడ్డారు. రెండు సంవత్సరాలు ఆలయ చైర్మన్‌గా చేసిన ఆయనకే మరోమారు ప్రభుత్వం అవకాశం కల్పించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ కమలాకర్‌రెడ్డికి నియామక పత్రాన్ని అందించారు. తనకు మరోమారు అవకాశం కల్పించేందుకు కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.



భిక్కనూరులో రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

కన్నుల పండువగా స్వామి వారి రథోత్సవం

భిక్కనూరు, మార్చి 18(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండల కేంద్రంలోని దక్షిణకాశీగా బాసిల్లుతున్న శ్రీ సిద్ధరామేశ్వర ఆలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అర్ధరాత్రి శ్రీ సదాశివమంత్ సిద్ధగిరి సమాధి వద్ద నుంచి ఉగ్రరూపుడై బ్యాండ్ చప్పుళ్ల, ఓంనమశివాయ నినాదాలతో ఆలయానికి చేరుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున స్వామి వారి రథోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.

నేడు దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ

కామారెడ్డి టౌన్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): జిల్లా సమగ్రశిక్ష ఆధ్వర్యంలో అలింకో ఉప కరణాల పంపిణీ సంస్థ సహకారంతో బుధవారం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు జీవన ఉపకరణాల పంపిణీని చేపట్టనున్నట్లు డీఈవో రాజు తెలిపారు. లబ్ధిదారులు తమ గుర్తింపుకార్డును తీసుకుని వచ్చి వారి పరికరాలను తీసుకోవాలని తెలిపారు. సీపీచైర్, వీల్‌చైర్, వినికిడి యంత్రాలు, క్యాలిపర్స్, క్రాచ్చర్స్, రూలేటర్స్, బ్రెయిలీ కిట్, ఎలక్ట్రానిక్ కర్రలు డాక్టర్ల పర్యవేక్షణలో లబ్ధిదారులను పరిశీలించి వ్యక్తిగతంగా అందిస్తామని తెలిపారు.

ఉపాధి హామీ హెల్త్ కిట్ల అందజేత

ఎల్లారెడ్డి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎల్లారెడ్డి ఎంపీడీవో ప్రకాష్ ఉపాధిహామీ కూలీల హెల్త్‌కిట్లను పంచాయతీ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతంలో కూలీలకు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్త్ కిట్లు వాడాలని ఆస్పత్రికి తరలించాలని సూచించారు. ఆయనతో పాటు ఏపీవో వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం యంత్రాల అందజేత

ఎల్లారెడ్డి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): యాసంగి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన యంత్రాలను మంగళవారం మార్కెట్ కమిటీ చైర్మన్ మారెడ్డి రజితారెడ్డి, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, లింగంపేట్ మూడు మండలాల పరిధిలో ఉన్న ఎనిమిది సహకార సంఘాలకు ప్యాడి క్లీనర్, తేమశాతం, టార్పాలీన్లు తదితర యంత్రాలను సహకార సంఘాల కార్యదర్శులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీకాంత్, వైస్ చైర్మన్ జొన్నల రాజు, సభ్యులు నాగం శంకరయ్య, ఫూల్‌సింగ్, గోపాల్, నాగేశ్వర్, హరి సిబ్బంది, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయ నూతన కమిటీ ఎన్నిక

దోమకొండ, మార్చి 18(ఆంధ్రజ్యోతి): దోమకొండ పెద్దమ్మ ఆలయ నూతన కమిటీని మంగళవారం పున్న లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగరపు ఎల్లయ్య, ఉపాధ్యక్షుడిగా అబ్రబోయిన పురుషోత్తం, సెక్రెటరీ అబ్రబోయిన రాజేందర్, కోశాధికారి గంప సంతోష్ కుమార్, ఉప కార్యదర్శి బట్టు రాజు, గౌరవ అధ్యక్షుడిగా పున్న లక్ష్మణ్, సలహాదారులుగా కామిండ్ల క్రిష్ణలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం



నాగిరెడ్డిపేటలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సొసైటీ అధ్యక్షుడు

పెద్ద కొడప్‌గల్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాటేపల్లి తండా, వడ్లం గ్రామాల్లో మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో సీసీ రహదారి నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు గాను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ సహకారంతో సీసీ రహదారి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రతీ గ్రామంతో పాటు తండాల్లో రహదారులు బాగు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

కుబ్యానాయక్ తండాలో జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

మండలంలోని కుబ్యానాయక్ తండా పరిధిలో ఉపాధిహామీ నిధులతో జీపీ భవన నిర్మాణ పనులకు నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తండాలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.20 లక్షల నిధులతో పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిప్ప మోహన్, మల్లప్ప పటేల్, శ్యామప్ప, పండరి, అహ్మద్, గంగాగౌడ్, భార్య నాయక్, పాండు నాయక్, శ్రీనివాస్, బాబు దేశాయ్, మష్టుపటేల్, ఇస్మాయిల్, ఆకుల రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట: మండల కేంద్రంలోని మత్తడికింది పల్లెలో మంగళవారం రూ.55లక్షలతో సీసీరోడ్డు పనులను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నారాగౌడ్ ప్రారంభించారు. ఏఆర్ఈజీఎస్ నిధులతో ఈ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. పనులను నాణ్యతగా చేపట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు, నాయకులు నగేష్, రాజు, వాహబ్, ప్రసాద్‌గౌడ్, ఎల్లమయ్య, ఏదుల్, అశోక్, శాదుల్లా, కిరణ్, నాయకులు ఉన్నారు.

నాగిరెడ్డిపేట: మండలంలోని వెంకంపల్లి గ్రామంలో మంగళవారం రూ.15 లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణం పనులను తాండూర్ సొసైటీ అధ్యక్షుడు గంగారెడ్డి పూజలు నిర్వహించి ప్రారంభించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామానికి రూ.15 లక్షలతో సీసీ రోడ్డు మంజూరైంది. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. సీసీ రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



బీర్కూర్‌లో టపాసులు కాలుస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

బీర్కూర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి) రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని బిల్లు ప్రవేశ పెట్టారు. ఈ బిల్లు పాస్ కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం బీర్కూర్ మండల కేంద్రంలోని కామప్పచౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోయిని శంకర్, డీసీసి కార్యదర్శి కొత్తకాపు కాంత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గొండ్ల శీను, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, మాజీ ఎంపీపీ రఘు, మాజీ ఎంపీటీసీ సందీప్, నాయకులు రాజు, సురేష్ లక్ష్మీనారాయణ, నారాయణ, సాయిలు, పుల్లేని పిరయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం, షబ్బీర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

కామారెడ్డి టౌన్: కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్‌లు పెంచుతామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం 29 శాతం నుంచి 42శాతానికి పెంచి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదింప చేసినందుకు సీఎం, ప్రభుత్వ సలహాదారుడు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పండ్ల రాజు, గోనె శ్రీనివాస్, చాట్ల రాజేశ్వర్, షేర్, కన్నయ్య, ప్రవీణ్, శంకర్, శివరాములు, మల్లయ్య, రాజేష్, మైమద్, శంకర్, శ్రీనివాస్, గంగాధర్, సత్యం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ: బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి టపాసులు కాల్చి కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. అదే విధంగా రాజీవ్ యువశక్తి పథకం ద్వారా మూడు లక్షల నుంచి ఐదు లక్షల వరకు రుణాలను అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, నార్ల సురేష్, ఏజాజ్, గురు వినయ్, రాజు, గంగారం, నర్సన్న, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాన్సువాడలో..

1 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తాం

• డీసీవో రాంమోహన్ రావు



బరంగేడ్గిలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు

బీర్కూర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఏప్రిల్ 1వ తేదీ నుంచి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని డీసీఓ రాం మోహన్‌రావు అన్నారు. మంగళవారం ఆయన డీఎస్‌వో మల్లిఖార్జున్ రావు, డీఎం రాజేందర్‌లతో కలిసి బీర్కూర్ సహకార సంఘానికి విచ్చేశారు. అనంతరం బరంగేడ్గి గ్రామానికి చేరుకున్నారు. వరి కోతలు ప్రారంభమైన దృష్ట్యా రైతులు కోసి ఆరబెట్టిన ధాన్యాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు రైతులతో మాట్లాడారు. వరి పంట పచ్చిగా ఉన్న సమయంలో వరి కోతలు చేపట్టవద్దన్నారు. పచ్చిగా ఉన్నప్పుడు పొట్ట దశలో ఉన్నట్లని, వరి పంట పూర్తి స్థాయిలో కోతకు రాలేదని గ్రహించాలన్నారు. పచ్చిగా ఉన్న సమయంలో వరి కోతలు చేపడితే రైతులకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. ఏప్రిల్‌లో అకాల వర్షాలు కురిసే అవకాశం, మార్చి నెలాఖరు వరకు లేదా ఏప్రిల్ మొదటి వారంలో కోతలు పూర్తి చేసుకోవాలని సూచించారు. రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామని అన్నారు. వారి వెంట బీర్కూర్ విండో కార్యదర్శి విఠల్, రైతులు ఉన్నారు.

అంగన్‌వాడీ వ్యవస్థ నిర్వీర్యానికి కుట్ర చేస్తున్న కేంద్రం



అదనపు కలెక్టర్ విక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న అంగన్‌వాడీలు

కామారెడ్డి టౌన్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ వ్యవస్థ నిర్వీర్యానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. గత రెండు రోజులుగా కలెక్టరేట్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టగా మంగళవారం అదనపు కలెక్టర్ విక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో నిధులు తక్కువ కేటాయించి అంగన్‌వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందన్నారు. దేశంలో ఉన్న కార్మికులను బజారుపాలు చేసి విదేశీ పెట్టుబడిదారులకు బడా వ్యాపారులకు సూట్‌కేసులు నింపుతున్నారన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల 23 డిమాండ్‌లను వెంటనే పరిష్కారం చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అంగన్‌వాడీ సెంటర్లకు మధ్యాహ్నం వరకే ఎండాకాలం సెలవు ప్రకటించాలని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు కేటాయించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త నర్సింలు, మోతీరాం నాయక్, వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను సత్కరిస్తున్న ఎంఈవో నాగేశ్వరరావు

నిప్పు లేకుండా పౌష్టిక ఆహారాన్ని
విద్యార్థులు తయారు చేయడం అభినందనీయం

• మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు

బాన్సువాడ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): నిప్పు లేకుండా పౌష్టికాహారం కలిగిన ఆహారాన్ని విద్యార్థులు స్వయంగా తయారు చేయడం ఎంతో అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం బాన్సువాడ పట్టణంలోని వాసవి హై స్కూల్‌లో నిప్పు లేకుండా విద్యార్థులు తయారు చేసిన ఆహార పదార్థాలను ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మం డల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు హాజరై ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులు తయారు చేసిన వివిధ ఆహార పదార్థాలను పాఠశాల యాజమాన్యంతో కలిసి తిలకించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అనంతచార్యులు, నాగులగామ గోపి, త్రిమూర్తి నాగరాజు, రాఘవేందర్ గుప్తా, ప్రిన్సిపాల్ శ్వేత, విజయ్ కుమార్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



నెమలి వెల్నెస్ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

విద్యార్థులు బాగా చదువుకుని
ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నసురుల్లాబాద్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. మంగళవారం మండలంలోని నెమ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం నాచుపల్లి గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, నర్సరీ, గిరిజన వసతి గృహంను సందర్శించారు. అలాగే నెమ్లి గ్రామంలోని వెల్నెస్ సెంటర్‌ను తనిఖీ చేసి వైద్యులు అందుబాటులో ఉంటున్నారా లేదా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు .ఆమె వెంట డీఈవో రాజు, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో సూర్యకాంత్, ఆయా శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన

నసురుల్లాబాద్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 10వ తరగతి పరీక్ష కేంద్రాలను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్ష కేంద్రాల్లో ఉన్నటువంటి ఫర్నిచర్, కరెంట్, మరియు విద్యార్థుల సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. ఆయన వెంట ఎంఈవో చందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

డివైడర్‌ను ఢీకొని యువకుడి మృతి

భిక్కనూరు, మార్చి 18(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో ప్రమాదవశాత్తు డివైడర్‌ను ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఆనం అనంత్ (28) తన స్నేహితురాలు సంజనతో కలిసి బైక్‌పై నిజామాబాద్‌లో శుభకార్యానికి హాజరై తిరిగి హైదరాబాద్‌కు వెళ్తుండగా జంగంపల్లి గ్రామ శివారులోని కృష్ణమందిర్ వద్దకు రాగానే బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే అనంత్ తీవ్ర గాయాలతో మరణించగా, సంజనకు గాయాలయ్యాయి. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి మహిళ మృతి

పిట్లం, మార్చి 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన సత్తవ్వ(45) ప్రమాదవశత్తు చెరువులో కాలు జారి పడి మంగళవారం మృతి చెందిందని ఎస్సై రాజు తెలిపారు. సంఘటన వివరాలు కిష్టాపూర్ గ్రామంలోని ఊర చెరువులో ఉదయం 10 గంటల సమయంలో బట్టలు ఉతకడానికి వెళ్లి బట్టలు ఉతుకుతుండగా ప్రమాదవశత్తు కాలు జారి చెరువులో పడి ఈత రాక నీట మునిగి ఊపిరి ఆడక మరణించిందని మృతురాలి భర్త బాలరాజు ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

మాచారెడ్డి, మార్చి 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన బానోత్ పద్మ(43) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు. బానోత్ పద్మ అంగవైకల్యంతో బాధపడడంతో పాటు గతంలో తన కాలు విరగడంతో మరింత కుంగిపోయి జీవితంపై విరక్తి చెంది ఈనెల 15న ఎలుకల మందు తాగిందని తెలిపారు. కుటుంబీకులు గుర్తించి సిరిసిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందిందని ఎస్ఐ తెలిపారు.

ట్రాక్టర్‌పై నుంచి పడి డ్రైవర్ మృతి

మద్నూర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మేనూర్ గ్రామ శివారులో ట్రాక్టర్‌పై నుంచి దశరథ్(25) పడి మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మేనూరు గ్రామ శివారులో ట్రాక్టర్‌లో నల్లమట్టి తరలిస్తుండగా అదుపుతప్పి డ్రైవర్ దశరథ్ ట్రాక్టర్ టైర్ కింద పడి మృతి చెందాడని తెలిపారు. భార్య భాగ్యశ్రీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

బదిలీపై వెళ్తున్న తహసీల్దార్‌కు సన్మానం

గాంధారి, మార్చి 18(ఆంధ్రజ్యోతి): గాంధారి తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ సతీష్‌రెడ్డి మాచారెడ్డి తహసీల్దార్‌కు బదిలీ అయ్యారు. తహసీల్దార్‌ను గాంధారి ప్రజాప్రతినిధులు కలిసి ఘనంగా సన్మానించారు. మండలంలో అందరితో కలిసిమెలిసి ఉంటూ విధులు నిర్వహించారని ఆయన సేవలను కొనియాడారు. నూతన తహసీల్దార్‌గా మాచారెడ్డి తహసీల్దార్ శ్వేత రానున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ సాయికుమార్, మాజీ సర్పంచ్ సంజీవ్, బల్వంతరావు, నితిన్, నారాయణ, చందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

భిక్కనూరు, మార్చి 18(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10 వతరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రంథాలయ సంస్థ చైర్మన్ పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాజాగంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

21న రైతుబజార్ వేలం పాట

రాజంపేట, మార్చి 18(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రైతుబజార్ వేలంపాటను ఈనెల 21న నిర్వహించనున్నట్లు ప్రత్యేకాధికారి రఘురాం తెలిపారు. డీఎల్‌పీవో ఆదేశాల మేరకు రాజంపేట గ్రామానికి సంబంధించిన రైతుబజార్ వేలం పాటను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మొక్కలను సంరక్షించాలి

దోమకొండ, మార్చి 18(ఆంధ్రజ్యోతి): మొక్కలను ఎండ తాకిడి నుంచి సంరక్షించాలని మండల ప్రత్యేక అధికారి జ్యోతి అన్నారు. మంగళవారం మండలంలోని చింతమాన్‌పల్లి, ముత్యంపేట గ్రామాలలో ఆమె సందర్శించారు. ఉపాధిహామీ పథకం నిధులతో బర్రెల షెడ్ నిర్మాణం, పౌల్ట్రీ కోళ్ల ఫారం నిర్మాణమునకు చేపట్టిన పనులను పరిశీలించారు. నర్సరీలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏపీఓ రజని, టిపిలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

పోచారంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు



రోడ్లను శుభ్రపరుస్తున్న విద్యార్థులు

నాగిరెడ్డిపేట, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాజేందర్‌నగర్ వ్యవసాయ కళాశాలకు చెందిన అగ్రికల్చర్ బీఎస్సీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు మండలంలోని పోచారం గ్రామంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం ద్వారా వివిధ సేవ కార్యక్రమాలను మంగళవారం ప్రారంభించారు. పోచారం గ్రామాన్ని ఎంపిక చేసుకున్న విద్యార్థులు గ్రామంలో వారం రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రామంలో మొదట ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని చేపట్టి గ్రామంలో రోడ్లను శుభ్రపరిచారు. మొక్కలు నాటారు. ప్లాస్టిక్ నిషేధం, మట్టి నమూనా, భూసార పరీక్షలు, ఎరువుల వినియోగం, మత్తు పదార్థాల నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. స్థానిక పాఠశాలలో ఉన్నత విద్యపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. స్థానిక వైద్యాధికారులచే గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తారు. రోజు వారీగా సేవా కార్యక్రమాలను విద్యార్థులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారి, పోచారం మాజీ సర్పంచ్ విజిత శ్రీనివాస్‌రెడ్డి, మాల్తుమ్మెద ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్‌రెడ్డి, శాస్త్రవేత్త రేవంత్, ఎన్ఎస్ఎస్ పీవోలు డాక్టర్ శ్రీలత, డాక్టర్ మీనా, డాక్టర్ చైతన్య, 127మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్	- దిల్‌రూబ
ప్రియా 70	- ఆఫీసర్ ఆన్ డ్యూటీ
ప్రియా 35	- ఛావా

బాన్సువాడ

మహేశ్వరి	- మజాకా
వెంకటేశ్వర	- దిల్‌రూబా

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	110	150	180
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

